రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 312 ఆదివారం 30-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-



2లో

## 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క

- రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజంటేషన్
- 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని వెల్లడి



2లో

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

- హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం
- కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం

# భారత్‌కు పుతిన్.. మోదీతో ఆ డీల్‌పై కీలక చర్చలు..

రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్ 4, 5న భారత్‌లో పర్యటిస్తారు. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నారు. S400 క్షిపణులు, Su-57 యుద్ధ విమానాల కొనుగోలు, చమురు డిస్కౌంట్‌లు, ఉక్రెయిన్ వివాదంపై కీలక చర్చలు జరుగుతాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం డిసెంబర్ 4 నుండి 5 వరకు భారత్‌ను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆయన 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించనున్నారు.



- ప్రపంచ రాజకీయాల్లో ఆసక్తి..
- రక్షణ సహకారం - 400 క్షిపణి వ్యవస్థలు
- చమురు - ఉక్రెయిన్ వివాదం

విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ పర్యటనను ధృవీకరించింది. "ఈ పర్యటన ఇరు దేశాల నాయకత్వానికి ప్రత్యేకం. విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అలాగే ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది"అని తెలిపింది.

ఈ శిఖరాగ్ర సమావేశంలో రక్షణ అంశాలు అజెండాలో ప్రముఖంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ సమయంలో S-400 వ్యవస్థ చాలా బాగా పనిచేశాయని రుజువు కావడంతో, భారత్ రష్యా నుంచి మరిన్ని S-400 వ్యవస్థలను కొనుగోలు చేయాలని చూస్తోంది. అయితే S-400 క్షిపణి వ్యవస్థల డెలివరీలో ఆలస్యం జరుగుతోంది. ఈ జాప్యానికి గల కారణాలను, మిగిలిన డెలివరీలు ఎప్పుడు పూర్తవుతాయో రష్యాను అడుగుతామని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. కనీసం రెండు స్క్వాడ్రన్ల అత్యాధునిక Su-57 యుద్ధ విమానాలను కొనుగోలు చేసే విషయం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే UH, సుఖోయ్ అప్‌గ్రేడేషన్ వంటి ఇతర ప్రధాన కార్యక్రమాలలో జాప్యాలను కూడా చర్చించి, వాటిని వేగవంతం చేయడానికి కృషి చేస్తామని సింగ్ తెలిపారు.

పుతిన్ పర్యటనలో అంతర్జాతీయ అంశాలు కూడా కీలకంకానున్నాయి. అమెరికా ఆంక్షల తర్వాత భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించింది. అందుకే భారత్‌కు ముడి చమురు కొనడానికి రష్యా మరిన్ని డిస్కౌంట్‌లు ఇచ్చే అవకాశం ఉంది. ఉక్రెయిన్ వివాదం

మిగతా 2లో



## హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి

- వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి
- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడి
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు : కిషన్ రెడ్డి
- వందేభారత్ రైలులో వరంగల్ చేరుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు జరుగుతున్నాయని, రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2లో

## బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై మంత్రి సీతక్క విమర్శలు

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే నిర్వహించేవారన్న సీతక్క
- ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెబుతామన్న మంత్రి


2


2లో

## 'మేమెందుకు భయపడతాం? వాళ్లకే అసలు భయం!'

- పాక్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్
- యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో భారత్, పాక్ అధికారుల మధ్య జరగాల్సిన చర్చలకు బ్రేక్
- చివరి నిమిషంలో భారత అధికారులు వెనుదిరిగారంటూ పాక్ తప్పుడు ప్రచారం

## ఎర్రకోట నిందితులకు 10 రోజులు కస్టడీ

- అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం
- ఓ ప్లాస్టిక్ కవర్‌లో దాచిన 18 లక్షల రూపాయల నగదును గుర్తించిన అధికారులు


2లో




## అగ్నిగుండమై భగ భగ మండిన రోజు.. ఆ రోజు : కేటీఆర్

నవంబర్ 29, 2009 ఉద్యమ ప్రస్థానంలో ఒక ఉజ్వల దృశ్యం. సావు నోట్లో తలపెట్టిన ఒక సాహసి సాహసం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్ర యాత్రనా.. అంటూ ఒక మహానాయకుడు గర్జించిన రోజు నవంబర్ 29, 2009. ఒక నినాదం.. సమరనాదం యావత్ జాతిని ఏకం చేసింది. పోరాట సముద్రం పోటెత్తి సునామి సృష్టించిన రోజులు ఆ పదకొండు రోజులు. అగ్నిపర్వతం బద్దలైనట్టు.. భూకంపం పుట్టినట్టు.. పెను తుపాను తీరాన్ని తాకినట్టు తెలంగాణ ఉద్యమ శిఖరం శిగమూగింది ఆనాడు. ముక్కోటి గొంతులు ఒక్కటై..

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 30 నవంబర్ 2025

# హైదరాబాద్ నుంచి వరంగల్‌కు
# వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్ :** హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. గరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి నుండి తొలుత ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నామని, తర్వాత స్పందనను బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతామని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు.

హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని, ఇందులో భాగంగా రామప్ప ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రైల్వేకోచ్‌ల తయారీ యూనిట్ కల సాకారం కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తవుతున్నాయని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు జరుగుతున్నాయని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేస్తున్నామని వివరించారు. వరంగల్‌లో పర్యటించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.

**కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ :** పీఎం మిత్ర పథకం కింద టెక్స్‌టైల్ పార్క్ చేపడుతున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ విమానాశ్రయం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూమి అప్పగిస్తే త్వరగా నిర్మాణం జరుగుతుందని అన్నారు. వరంగల్ నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని నిర్ణయించామని, కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని, కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని తెలిపారు.

**పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేస్తున్నాం : కిషన్ రెడ్డి**

**పత్తి కొనుగోలు కేంద్రాలు పెంచాలి :** అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు అయ్యాయని, హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని చెప్పారు.
రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. కబ్జాలకు గురవుతున్న వరంగల్ ఖిల్లా భూములను రక్షించాలని కోరారు. పత్తి కొనుగోళ్లపై సీసీఐ అధికారులతో చర్చించామని, గత సంవత్సరం 41 లక్షల పత్తి బేళ్లను సీసీఐ కొనుగోలు చేసిందని, గత సంవత్సరం కంటే ఈసారి పత్తి కొనుగోలు కేంద్రాలను పెంచామని, పత్తి కొనుగోలు కేంద్రాలు 113 నుంచి 127కు పెంచామని ఆయన వివరించారు.

**రైల్వేస్టేషన్ క్యాంటీన్‌లో 'ఛాయ్ పే' చర్చా కార్యక్రమం :** వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం ఉదయం పరిశీలించారు. ఇందుకోసం ఆయన వందేభారత్ ట్రైన్‌లో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్నారు. అనంతరం రైల్వేస్టేషన్ క్యాంటీన్‌లో 'ఛాయ్ పే' చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు.
"రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం మొదటి ఫేజ్‌లో భాగంగా 521 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇంకా దీనికి కావాల్సిన పరికరాలు రావాల్సి ఉంది. చాలా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ యూనిట్ నిర్మాణం చేపడుతున్నాం. ఇక్కడ ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయినందున సంతోషంగా ఉంది. వచ్చే ఏడాదిలో దీన్ని పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నాం. ఇక్కడి నుంచి దేశమంతటికీ రైల్వే అనుసంధానం ఉంది. కాబట్టి, ఇక్కడ తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులను చాలా వేగవంతంగా అన్ని రాష్ట్రాలకు పంపిణీ చేసే అవకాశం ఉంది. ఈ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దేశ రైల్ నెట్‌వర్కును మరింతగా అభివృద్ధి పరిచేందుకు ఉపయోగపడుతుంది."– కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

# 'మేమెందుకు భయపడతాం? వాళ్లకే అసలు భయం!'

భారత్‌పై మరోసారి తన అక్కసును వెళ్లగక్కింది పాకిస్థాన్. యూకేలో జరిగే ప్రముఖ చర్చల్లో పాల్గొనకుండా భారత అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారాలు చేసింది. అయితే దీనిపై స్పందించిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా బదులిచ్చారు. దాయాది దేశం తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందన్నారు. భారత్ తరఫున పాల్గొనాల్సిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం. ఎం. నరవాణే, సుబ్రమణియన్ కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ తెలిపారు.

**అసలేం జరిగిందంటే?**
యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్– పాక్ అధికారుల మధ్య చర్చ జరగాల్సి ఉంది. ఈ చర్చల్లో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం. ఎం. నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ఫైసల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు.
అయితే ఈ చర్చల్లో పాల్గొనకుండా భారత అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు పేర్కొన్నారు. అయితే అందుకు కారణాలు మాత్రం తెలపలేదు అని ఎక్స్‌లో పోస్ట్ చేసింది.
అయితే ఈ విషయంపై స్పందించిన న్యాయవాది దీపక్ దాయాది దేశానికి గట్టిగా బదులిచ్చారు. పాక్ అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోలేదన్నారు. ఇద్దరు అధికారులు హాజరు కాలేకపోతున్నందున తాను యూకేకు వెళ్లి మరో బృందాన్ని ఏర్పాటు చేసుకొని చర్చకు సిద్ధమైనట్లు దీపక్ తెలిపారు. అయితే చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారని చెప్పారు. దీంతో చర్చ ఆగిపోయిందని ఇది తనకు ఆగ్రహం తెప్పించిందని దీపక్ తెలిపారు. పాక్ బృందం కూడా యూకేలో ఉందని, అయితే భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. తమను నేరుగా ఎదుర్కోలేక దాక్కుందని ఎద్దేవా చేశారు. పాక్ బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే తమతో చర్చకు రావాలని ఆయన పాక్‌కు సవాల్ విసిరారు. ప్రపంచమంతా చూసే చర్చలో భారత్‌ను ఎదుర్కోవడానికి బదులుగా, పాక్ పిల్లల వెనుక ఎందుకు దాక్కుందని దీపక్ ప్రశ్నించారు. ఇదిలా ఉండగా దీపక్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు, ఆయన పంచుకున్న ఆధారాల ఆధారంగా, భారత్‌పై పాక్ చేసింది అసత్యప్రచారమని, చర్చకు చివరి క్షణంలో భారత్ వెనక్కి తగ్గిందని పాక్ చేస్తున్న వాదనలు నిరాధారమైనవని స్పష్టం చేశాయి.

# 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క

విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని అన్నారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సీఎం, కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలని, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని వెల్లడించారు. ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని, పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని వివరించారు.

ఏటా 10 శాతం పవర్ గ్రోత్ : 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని, ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరో స్థానంలో ఉందని గుర్తు చేశారు. 2014లో పవర్ డిమాండ్‌లో 6,755 మెగావాట్లు ఉండేదన్న ఆయన 2025లో 18,138 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. 2034 నాటికి 39,229 మెగావాట్లకు పెరుగుతుందని, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందని, 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం పవర్ గ్రోత్ అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

**ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోంది :** విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోందని, 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అన్నారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని సూచించారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 24,760 మెగావాట్లని, విద్యుత్ స్టోరేజ్‌పై ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు చేయలేదని, అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ స్టోరేజ్‌కు ప్రణాళిక లేదని వివరించారు.

విద్యుత్ ఉత్పత్తిపై భారం : విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్, పంప్‌డ్ స్టోరేజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్‌డ్ స్టోరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని తెలిపారు. పంప్‌డ్ స్టోరేజ్‌కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని, ఏపీలో ఒక్క ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రాష్ట్రానికి కావాల్సిన వాటర్, ఎనర్జీ పుష్కలంగా ఉన్నాయని, ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తోందని తెలిపారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ వద్ద ఎక్కడా బొగ్గు గనులు లేవని, వందల కిలోమీటర్ల నుంచి బొగ్గు తీసుకురావాల్సి వస్తోందని, విద్యుత్ ఉత్పత్తిపై భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వం బొగ్గు గనుల వద్దనే థర్మల్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలని చూస్తుందని, ఎన్టీపీసీ, జెన్‌కో ఎవరు తక్కువ ధరకు నిర్మిస్తే వారికే ఇస్తామని, గత ప్రభుత్వం మాదిరిగానే కొనసాగుతుందని అనుకుంటున్నారని, అది తప్పని వివరించారు. "ఉత్పత్తి రంగాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందితేనే వాటి ద్వారా ఉత్పత్తి భారీ స్థాయిలో పెరిగి రాష్ట్ర జీఎస్టీకి ఉపయోగపడుతోంది. ఎకానమీ ఆశించిన స్థాయిలో వస్తోంది. ఉత్పత్తి రంగాలకు పవర్ చాలా ముఖ్యం.
విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోంది. 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నాం."– భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

# హైదరాబాద్‌లో మరో రెండు
# ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు.
ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను మహిళా పొదుపు సంఘాలకే అప్పగించి,
వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.
త్వరలోనే మహిళా సంఘాలకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ భోజన కేంద్రాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అనంతరం
మంత్రి పొన్నం, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు క్యాంటీన్లలో కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సీపీ సజ్జనార్ కీలక నిర్ణయం.. సంచలన కేసుల కోసం హైదరాబాద్ పోలీసుల కొత్త అస్త్రం

**హైదరాబాద్‌లో సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సీఐటీ) ఏర్పాటు**

**సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ సన్నాహాలు**

**సంచలన, కీలక కేసులను సీఐటీకి అప్పగించాలని నిర్ణయం**

హైదరాబాద్ పోలీసు శాఖ దర్యాప్తు ప్రక్రియను మరింత పటిష్టం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకోనుంది. నగరంలో సంచలనం సృష్టించే, కీలకమైన కేసుల విచారణ కోసం ప్రత్యేకంగా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సీఐటీ)ను ఏర్పాటు చేసేందుకు పోలీస్ కమిషనర్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త బృందం ఏర్పాటుతో ముఖ్యమైన కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం అన్ని రకాల కేసులను స్థానిక పోలీస్ స్టేషన్లు, ఇతర విభాగాలు దర్యాప్తు చేస్తున్నాయి. అయితే, సీఐటీ ఏర్పాటు ద్వారా సాధారణ కేసులతో సంబంధం లేకుండా కేవలం సంచలనాత్మక కేసులపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది. ఇది దర్యాప్తులో జాప్యాన్ని నివారించి, నాణ్యతను పెంచుతుందని పోలీసు శాఖ అంచనా వేస్తోంది.

# భారత్‌కు పుతిన్.. మోదీతో
# ఆ డీల్‌పై కీలక చర్చలు..

త్వరగా ముగియాలని, శాశ్వత శాంతి నెలకొనాలని ప్రధాని మోదీ పదేపదే కోరుతున్నారు. ఈ యుద్ధాన్ని ఆపే శాంతి మార్గం గురించి కూడా మోదీ, పుతిన్ చర్చిస్తారు. ఇటీవల విదేశాంగ మంత్రి జైశంకర్ ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో చర్చించి, వివాదాన్ని త్వరగా ముగించడానికి, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి భారత్ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. ఈ అంశంపై పుతిన్, మోదీ మధ్య చర్చల్లో కీలక స్థానం లభించే అవకాశం ఉంది.
రష్యా ఎప్పుడూ భారతదేశానికి ఒక నమ్మకమైన స్నేహితుడిగా ఉంది. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పుతిన్‌కు విందు ఇవ్వనున్నారు. పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 2021లో భారతదేశంలో పర్యటించారు.

# బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై
# మంత్రి సీతక్క విమర్శలు

బీఆర్ఎస్ చేపట్టిన దీక్షా దివస్‌పై తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ నిర్వహించేవారని, అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు ఆ పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని అడ్డుకునే కుట్రతోనే బీఆర్ఎస్ దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతోందని ఆమె మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనని ఆమె ఆరోపించారు. ఆ పార్టీ దగ్గర ప్రస్తుతం అధికారం మాత్రమే లేదని, కానీ కోట్లాది రూపాయలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటామని, లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని ఆమె విమర్శించారు. దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని ఆమె స్పష్టం చేశారు.

# ఎర్రకోట నిందితులకు
# 10రోజులు కస్టడీ

ఎర్రకోట పేలుడు కేసులో అరెస్టైన ముగ్గురు వైద్యులు, మత ప్రచారకుడికి ఢిల్లీ కోర్టు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ఈ ఆత్మాహుతి పేలుడుకు పాల్పడిన వ్యక్తితో సంబంధాలున్న వైద్యులు– ముజమ్మిల్ గనయీ, అదీల్ రథేర్, షహీనా సయీద్‌లనుబీ ఇర్ఫాన్ అహ్మన్ వగాయ్ అనే మత ప్రబోధకుడిని ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి అంజు బజాజ్ చంద్నా ముందు హాజరుపరిచారు. దీనిపై విచారణ చేపట్టిన జడ్జీ వారిని 10 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీలోని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. అంతకుముందు డాక్టర్లు ముజమ్మిల్ గనాయి, అదీల్ రాథర్, షాహీనా సయీద్‌తో పాటు మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేయ్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత వీరిని జాతీయ దర్యాప్తు సంస్థ (%చీఙూ%) కస్టడీలోకి తీసుకుంది. ఆ నలుగురు కూడా ఎర్రకోట పేలుడు కుట్రలో ప్రముఖ పాత్ర పోషించినట్టు కేంద్ర ఏజెన్సీ పేర్కొంది. ఇప్పటివరకు ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు %చీఙూ% తెలిపింది. "ఆత్మాహుతి బాంబు దాడికి సంబంధించి వివిధ ఆధారాల కోసం ఏజెన్సీ అన్వేషణ కొనసాగిస్తోంది. ఈ దారుణ దాడిలో పాల్గొన్న ఇతరులను గుర్తించడానికి సంబంధిత పోలీసు దళాలతో సమన్వయంతో రాష్ట్రాల్లో సోదాలు నిర్వహిస్తోంది." అని %చీఙూ% ఒక ప్రకటనలో తెలిపింది.

**అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం!**
మరోవైపు ఢిల్లీ ఎర్రకోట వద్ద పేలుడు కేసులో తవ్వేకొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో కీలక నిందితురాలైన షాహీన్ షహీద్ గదిలో 18 లక్షల రూపాయల నగదు లభ్యమైనట్లు జాతీయ మీడియా వర్గాలు తెలిపాయి.
కేసు దర్యాప్తులో భాగంగా అల్ ఫలా యునివర్సిటీలో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. షాహీన్ సమక్షంలో ఆమె నివసించిన రూమ్ నెంబర్ 22తో పాటు క్యాబిన్, ఆమె బోధించిన తరగతి గదులను పరిశీలించారు. ఈ క్రమంలోనే ఓ ప్లాస్టిక్ కవర్‌లో దాచిన 18 లక్షల రూపాయల నగదును అధికారులు గుర్తించినట్లుగా తెలుస్తోంది. ఈ నగదు మొత్తాన్ని వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కార్యకలాపాల కోసమే దాచినట్లుగా తెలుస్తోందని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఈ క్రమంలో షాహీన్ ఎవరెవరినీ సంప్రదించిందనే అంశంపైనా దృష్టి సారించారు. తద్వారా ఈ పూర్తి ఉగ్ర నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు యత్నిస్తున్నారు.

# అగ్ని గుండమై భగ భగ
# మండిన రోజు.. ఆ రోజు : కేటీఆర్

నాలుగు దిక్కులు ఏకమై ఊరువాడ ఉగ్రూతలూగింది ఆ దీక్ష సందర్భంగా. పల్లెలు పట్టణాలు పరవళ్లుతొక్కినయి. ఉద్యమ కెరటాలై ఎగిసిపడినయి మన యూనివర్సిటీలు, మన విద్యార్థి బృందాలు. మడి దున్నె రైతు, బడికెళ్లె విద్యార్థి, కార్మికుడు, కార్యాలయంలో ఉద్యోగి, నల్లకోటు వేసుకున్న లాయర్లు, తెల్లకోటు వేసుకున్న డాక్టర్లు, కలం పట్టిన జర్నలిస్టులు, దేశ విదేశాల్లోని ఎన్ఆర్ఐలు విజృంబించి రోడ్లమీదికొచ్చి బిడ్డా మా తెలంగాణ మాకియ్యి అని బరిగీసి కొట్లాడిన ఒక ఉత్కృష్టమైన సందర్భం ఆనాటి కేసీఆర్ నిరాహార దీక్ష. ఒక బక్క పలుచని యోధుడు ఉక్కు కల్పంతో..మహా ఋషిలా తపస్సు చేస్తూ.. ఎవ్వరి మాటా వినకుండా మరణం అంచుల్లోకి పోతుంటే అగ్ని గుండమై భగ భగ మండిన రోజు నవంబర్ 29, 2009. దీక్షా – దివస్ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మాట్లాడిన మాటలు నవంబర్ 29, 2009 ఉద్యమ ప్రస్థానంలో ఒక ఉజ్వల దృశ్యం. సావు నోట్లో తలపెట్టిన ఒక సాహసి సాహసం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్ర యాత్రనా.. అంటూ ఒక మహానాయకుడు గర్జించిన రోజు నవంబర్ 29, 2009. ఒక నినాదం.. సమరనాదం యావత్ జాతిని ఏకం చేసింది. పోరాట సముద్రం పోటెత్తి సునామి సృష్టించిన రోజులు ఆ పదకొండు రోజులు. అగ్నిపర్వతం బద్దలైనట్టు.. భూకంపం పుట్టినట్టు.. పెను తుపాను తీరాన్ని తాకినట్టు తెలంగాణ ఉద్యమ శిఖరం శిగమూగింది ఆనాడు. ముక్కోటి గొంతులు ఒక్కటై.. నాలుగు దిక్కులు ఏకమై ఊరువాడ ఉగ్రూతలూగింది ఆ దీక్ష సందర్భంగా. పల్లెలు పట్టణాలు పరవళ్లుతొక్కినయి.
ఉద్యమ కెరటాలై ఎగిసిపడినయి మన యూనివర్సిటీలు, మన విద్యార్థి బృందాలు. మడి దున్నె రైతు, బడికెళ్లె విద్యార్థి, కారానాలో కార్మికుడు, కార్యాలయంలో ఉద్యోగి, నల్లకోటు వేసుకున్న లాయర్లు, తెల్లకోటు వేసుకున్న డాక్టర్లు, కలం పట్టిన జర్నలిస్టులు, దేశ విదేశాల్లోని ఎన్ఆర్ఐలు విజృంబించి రోడ్లమీదికొచ్చి బిడ్డా మా తెలంగాణ మాకియ్యి అని బరిగీసి కొట్లాడిన ఒక ఉత్కృష్టమైన సందర్భం ఆనాటి కేసీఆర్ నిరాహార దీక్ష. ఒక బక్క పలుచని యోధుడు ఉక్కు కల్పంతో..మహా ఋషిలా తపస్సు చేస్తూ.. ఎవ్వరి మాటా వినకుండా మరణం అంచుల్లోకి పోతుంటే అగ్ని గుండమై భగ భగ మండిన రోజు నవంబర్ 29, 2009. దీక్షా – దివస్ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మాట్లాడిన మాటలు

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..
# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచు అభ్యర్థుల పోటీ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది



**తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 29** శ్రీరంగాపూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల గ్రామపంచాయతీలకు అన్ని వార్డు నెంబర్లకు పూర్తిస్థాయిలో అభ్యర్థులను పూర్తి చేయడం జరిగింది దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పాలనలో నేరుగా గ్రామపంచాయతీకి నిధులు అందించడం జరుగుతుంది కాబట్టి ప్రధానమంత్రి గారి సూచనల మేరకు కేంద్రం నుంచి వచ్చే ప్రతి స్కీములు నేరుగా లబ్ధిదారులకు చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల సర్పంచుల ఇంచార్జ్ బి శ్రీశైలం గౌడ్ గారు సూచించారు ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు మండల ప్రధాన కార్యదర్శులు శిట్టి రాజుల శివ ఎల్ల స్వామి మండల కోశాధికారి కుమారి రాముడు భూత్ అధ్యక్షులు రాజేష్ గుంటి శివ జానీ శ్రీహరి శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నామినేషన్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

### 30. 11.2025 నుంచి నామినేషన్ల స్వీకరణ31.



**తొలి సమయం పెద్దవంగర నవంబర్ 29**నామినేషన్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కావున ఇద్దరికీ మించి ఎక్కువ మంది నామినేషన్ సెంటర్ల వద్ద గుమి కూడా రాదు నామినేషన్ సెంటర్ ల వద్దా100 మీటర్ లైన్ ఉంటుంది.కావున ఆ లైన్ దాటి ఎక్కువ మంది నామినేషన్ సెంటర్ వద్దకు రాకూడదు.నామినేషన్ చేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే నామినేషన్ సెంటర్ లోపలికి అనుమతి చేయబడుతుంది. కావున నామినేషన్ చేయడానికి వచ్చే అభ్యర్థులు దీన్ని దృష్టిలో పెట్టుకొని డ్యూటీలో ఉన్న పోలీసులకు సహకరించాలి. సాయంత్రం 5 దాటిన తర్వాత నామినేషన్ సెంటర్ లోపలికి అనుమతించబడదు, కావున నామినేషన్ చేసే అభ్యర్థులు ఐదు లోపే లోపలికి వెళ్లగలరు.నామినేషన్ వేసే క్రమంలో డ్యూటీలో ఉన్న సిబ్బందిపై ఏ విధమైన చెడు ప్రవర్తన ఉంటే వారి పైన కఠినమైన చట్టపర చర్యలు తీసుకుంటాము. ఎస్ఐ పెద్ద వంగర

## జర్నలిస్ట్ శ్రీనివాస్ కు అశ్రు నివాళి.



**తొలి సమయం తొర్రూరు నవంబర్ 29**తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మాచర్ల శ్రీనివాస్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతి కి గురైందని శ్రీనివాస్ మిత్రులు అన్నారు.హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యం లో తొర్రూరు గెస్ట్ హౌస్ ముందు ఏర్పాటు చేసిన సంతాప సభలో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి.హుస్సేన్,సభ్యులు,పాల్గొన్నారు.కార్యక్రమంలో డిజిటల్ విలేకర్లు పాల్గొని శ్రీనివాస్ కు సంతాప సభలో పాల్గొని పూలు సమర్పించి అతని ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం అని అన్నారు.కార్యక్రమంలో డిజిటల్,విలేకర్లు,మహంకాళి.వెంకటేశ్వర్లు ,వెల్తూరి.పూర్ణచందర్,రాయిశెట్టి.ఉపేందర్, మడిపేది.కార్తీక్, ధరావత్ రాజేందర్,పస్తం.సాంబ.నాల్లం.శ్రీనివాస్.ఉమేశ్,హరీష్,శ్రీకాంత్, మహమ్మద్ రహీం మరియు అతని మిత్రులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలోకి భారీగా కాంగ్రెస్ పార్టీ నుండి వలసలు.



**తొలి సమయం, వనపర్తి, నవంబర్ 29** గౌరవ నిరంజన్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి వలసలు.సాదరంగా ఆహ్వానం అండగా ఉంటానని మాజీ మంత్రి భరోసా.గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యములో పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి శ్రీమతి.స్వాతి, హరికుమార్ రెడ్డి,మాదిరెడ్డితో పాటు 200మంది బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలి శ్రీమతి స్వాతి గారికి సర్పంచ్ అభ్యర్థిగా మద్దతు తెలిపారు.అదేవిధంగా అంకాయపల్లి తాండా నుండి మొత్యానాయక్,చంద్రు,బుచన్న,నాగరాజుతో పాటు 100మంది కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మోత్యా నాయక్ గారికి సర్పంచ్ అభ్యర్థిగా మద్దతు తెలిపారు. ప్రజలు కె.సి.ఆర్ గారిని ఓడించి తప్పు చేశామని అభివృద్ధి అంటే కె.సి.ఆర్ అని నమ్మి పార్టీలోకి వస్తున్న అందరినీ సముచిత స్థానం కల్పించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్ కంకల బీరయ్య ఆర్థిక ఇబ్బందులతో మృతి..

**-డబ్బులు రాక పోవడం వలన**

**28పెన్షనర్స్ చనిపోయారు**

**పెన్షనర్స్ మృతులు అన్ని ప్రభుత్వ హత్యాలే..**

**రేవా జిల్లా అధ్యక్షులు సంక భాద్రీనారాయణ**

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 29:**కేసముద్రం మండల పెనుగొండకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కంకల బీరయ్య అనారోగ్యంతో వైద్య చికిత్సకు డబ్బులు లేక నేడు హైదరాబాదులో చనిపోయారు అని రెవ జిల్లా అధ్యక్షులు సంక భద్రి నారాయణ అన్నారు, ప్రభుత్వం 2024 మార్చ్ నుండి నేటి 20 మాసాలు దాటినా గాని రావాల్సిన బకాయిలు రాలేదని ఆయన అన్నారు. నేటికి 28 మంది చనిపోయారు అన్నారు, ప్రభుత్వం నిర్లక్ష్య వలనే ఈ




మృతులన్నీ జరిగాయి అన్నారు, ఇవన్నీ ప్రభుత్వ హత్యలే అని ఎర్కొన్నారు. కావున దయచేసి వెంటనే పెన్షనర్స్ కు రావాల్సిన బకాయిలు చెల్లించాలని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ డిమాండ్ చేశారు. ఇంకా అనేక మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు బెడ్ రిడెన్ అయ్యారని తెలిపారు, ప్రభుత్వం వెంటనే స్పందించి పదవి విరమణ చెందిన ఉద్యోగులకు దాచుకున్న ఉద్యోగులకు డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నేడు అత్యవసర సమావేశం అని ఏర్పాటుచేసి ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్ గారు, గౌరవ అధ్యక్షులు గోవర్ధన్ గారు, మురళిధర స్వామి గారు, యోగేశ్వర రావు గారు, పల్ల వెంకన్న గారు, గుదే చంద్రమౌళి గారు, సుంకర వెంకటేశ్వర్ల పద్మావతి గారు, నిరంజన్ రెడ్డి గారు, మహబూబాబాద్ జిల్లాలోని పెన్షనర్స్ అందరూ అందరు పాల్గొని ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు ..

# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి.

**నవీన్ యాదవ్ సన్మాన సభలో**

**పాల్గొన్నమల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్**

తొలి సమయం, ఇల్లందు నవంబర్,29. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18% ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం నాడు హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.

రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశువులు గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని





అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని, 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని, ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో మనకు ఉన్న ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ ఏ లో చేర్చాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ మురళి మారుతి ఎట్టయ్య, పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయి న నరసింహారావు,
మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు బరిగల రామ్మూర్తి అంగడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్ వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్ మరియుతదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలి.



**గుండాల సీఐ యల్. రవీందర్.**

తొలి సమయం,గుండాలనవంబర్, 29. కొమరారం పి యస్. పరిధిలోని 'భద్రు తండ' లో ఎలక్షన్ గురించి అవగాహనా సమావేశం నిర్వహించడం జరిగింది.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరుగడానికి ప్రజలు కింది మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలి.ఎవరు చట్టం ను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటాం. డబ్బు మద్యం బహుమతులు పంపిణీ నిషేధంప్రతి ఓటర్ తన ఇష్టమైన అభ్యర్థికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఓటు వేయాలి.ఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు నేరాలు.ప్రచారం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే చేయాలి.స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీలు అనుమతి ఉన్నప్పుడు మాత్రమే నిర్వహించాలి.పోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, ప్రచార పదార్థాలు తీసుకెళ్లరాదు.

క్యూలో నిలబడి శాంతియుతంగా ఓటు వేయాలి.ఓటు వేయడానికి (ఓటర్ ) లేక ఇతర ప్రభుత్వ ప్రూఫ్ తప్పనిసరిగా తీసుకురావాలి.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారి గురించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే తెలపాలి. డయల్ 100 లేదా కొమరారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.ఎన్నికల ఫలితాల తరువాత సంబరాలు, బాణసంచా, ర్యాలీలు, భారీ సమావేశాలు పోలీస్ అనుమతి లేకుండా నిర్వహించరాదు.ప్రజలందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించి ఎన్నికలను శాంతియుతంగా, స్వచ్ఛంగా నిర్వహించడానికి ముందుకు రావాలని కోరుకుంటున్నాం.ఇట్టి కార్యక్రమం లో కొమరారం యస్.ఐ. నాగుల్ మీరా,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం
ఆదివారం 30 నవంబర్ 2025

## ఇల్లందు, సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ అదృశ్యం



తొలి సమయం, ఇల్లందునవంబర్, 29.ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వల్లగా మంగమ్మ, శుక్రవారం రాత్రి నుండి కనబడటం లేదు. భర్త వల్లాల నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి వల్లాల మంగమ్మ శుక్రవారం రాత్రి అదృశ్యమైంది నిన్న రాత్రి నుంచి తన ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది తమ బంధువుల తెలిసిన వాళ్ల పిల్లలు సైతం చూసామని ఆచూకీ తెలియడం లేదంటూ పేర్కొన్నారు ఇవాళ ఇల్లందు పోలీస్ స్టేషన్లో సైతం మిస్సింగ్ కేసు కింద నమోదు చేశామని పేర్కొన్నారు తమ ఇంట్లో ఎటువంటి కలహాలు లేవని అంతా బాగానే ఉంటున్నామని తనకు ఎవరితో శత్రుత్వం లేదంటూ మా వదిన వ్యక్తం చేశారు. తిరిగి టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వల్లాల మంగమ్మ, ఎన్నికల నేప థ్యంలో డిసెంబర్ 3న నామినేషన్ వేసే క్రమంలో అనుమాదాస్పదంగా కనిపించకపోవడం సర్వత్ర ఆశ్చర్ య అనుమానాలు రక్త మవుతుంది మల్లాల మండలం బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ బానోత్ హరిప్రియ నాయక్ సుభాష్ నగర్ లోని మంగమ్మ ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు మాట్లాడారు కుటుంబ సభ్యులు సైతం మంగమ్మ ఆచూకీ తెలియకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు సర్పంచ్ ఎన్నికల్లో వల్లాల మంగమ్మ గెలుపు ఖాయమని ఈ నేపథ్యంలో రాజకీయంగా ఏమైనా కుట్రలు జరుగుతున్నాయా అనే విషయంపై ఇల్లందు మండలంలో చచ్చా నియాసం అయింది పొలాల మంగమ్మ మిస్సింగ్ విషయంపై పోలీసులు సైతం విచారిస్తున్నట్లు తెలిపారు. ఇది ఇలా ఉంటే రాజకీయాల్లో ఎత్తుగడలో భాగంగా వల్లాల మంగమ్మను బెదిరింపులకు గురి చేసినట్లయితే ఉపేక్షించేది లేదంటూ, ఎంతటి వారితోనే నా పోరాటం చేస్తామని, రేపు పూర్తి వివరాలతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తామని భర్త వల్లాల నరసయ్య పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ భర్త నరసయ్య టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

## బహిరంగ వేలంలో రూ.20 లక్షలకు సర్పంచి పదవి.

### బహిరంగ వేలం నిర్వహిస్తున్న గ్రామపెద్దలు.



తొలి సమయం, కామేపల్లినవంబర్, 29. సర్పంచి స్థానంపై మక్కువ ఉన్న తండావాసులు ఎట్టకేలకు పదవి దక్కించుకోనేందుకు పోటీపడి అత్యధికంగా రూ.20 లక్షలు చెల్లించేందుకు అంగీకారం తెలపడంతో, ఓ అభ్యర్థికి గ్రామ పెద్దలందరూ ఐక్యంగా పదవి అప్పగించేందుకు ఒప్పందం చేసుకున్న ఘటన ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలంలోని, జోగ్గూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ పంచాయతీలో పూర్తిగా ఎస్టీ లంబాడీ తెగకు చెందిన వారు నివాసం ఉంటున్నారు. రిజర్వేషన్లో పంచాయతీ సర్పంచి స్థానం ఎస్టీ మహిళకు కేటాయించారు. ఇక్కడ రెండో విడుత ఈ నెల 30 నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. బహిరంగ వేలం పాటలో ఏడుగురు అభ్యర్థులు పదవి కోసం పోటీ పడ్డారు. గ్రామ పెద్దల సమక్షంలో రూ.5,16,000 నుంచి వేలం పాట ప్రారంభం కాగా అత్యధికం ధర రూ.20 లక్షలకు అభ్యర్థి (సైదమ్మ భర్త భూక్యా లక్ష్మణ్) పాట పాడారు. నగదును గ్రామంలో నిర్మించనున్న అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఆలయ అభివృద్ధి కోసమే... మా గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది. ఈసారి ఎన్నికల్లో ఆలయ అభివృద్ధి కోసం ఆ ఆలయాన్ని అభివృద్ధి చేసే వారికి ప్రాధాన్యత ఇచ్చి పంచాయితీ సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని నిర్ణయించాం. అందులో భాగంగానే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వచ్చిన డబ్బులన్నీ ఆలయ అభివృద్ధికి వినియోగించేలా గ్రామస్తులంతా ఏకగ్రీవంగా నిర్ణయించారూ.

# చల్లముద్రం గ్రామపంచాయతీ లో రాజకీయాలకు అతితంగా ఐక్యప్రంట్ అవిర్భావం.

తొలి సమయం, ఇల్లందునవంబర్, 29.ఇల్లందు మండలం చల్లముద్రం పంచాయతీ లో రాజకీయాలకు అతీతంగా , నూతనంగా ఐక్యప్రంట్ అవిర్భావం జరిగింది. వేములవాడ గ్రామములలో ఫంక్షన్ హాలులో అన్నిపార్టీల నాయకులు కార్యకర్తలు సమావేశం మై ఐక్యఫ్రంట్ ఏకగ్రీవంగా నూతన కమిటి నీ ఏన్నుకొవడం జరిగింది. ఐక్యఫ్రంట్ కన్వీనరు గా బండారి శ్రీనువాసు,, కొకన్వీనరుగా యలం పల్లి బుచ్చయ్య , నరాటి వెంకటేశ్వర్లు,, గౌవరవ సలహాదారుడిగా బండారి వెంకన్న , గౌవరవ సభ్యులుగా సట్ల శ్రీను, మొడెం కొటయ్య, వడ్డె నర్సింహారావు, పబ్బు శ్రీను, ఏపె శంకర్ కల్తీ భద్రయ్య,కౌలూరి స్వామి కల్తీ సుభద్ర, ఎట్టి కొటయ్య, . అయిలు నారాయణ, అయిలు యాకయ్య, అయిలు రమేష్, గుగ్గిలసత్యం, సరిలాల్, బనిస్యా, మంగిలాలును ఏక గ్రీవనంగా ఎన్ను కొవడం జరిగింది,, నూతనంగా ఏన్నీకైన నూతన కమిటి పంచాయితిలో



అవినీతి బందుప్రీతిలేనీ సుపారలనకై, పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఐక్యఫ్రంట్ నూతన కన్వీనరు, బండారి శ్రీను, కొ కన్వీనరు యలంపల్లి బుచ్చయ్య, నరాటి వెంకటేశ్వర్లు, మాట్లాడుతు,, గత సర్పంచ్ అవినీతి అక్రమాలు నియంత్రుత్వపొకడ , నిధుల దుర్వీనియొగాలు ప్రభత్వభూముల ఆక్రమితం,అదికార బలంతొ బెదిరింపులు, ప్రశ్నించేవారిపై కేసులు, దొరల పొకడలకు వ్యతిరేకంగా ఐక్యప్రంట్ అవిర్భావం .ప్రతి పేదవాడికి రాజకీయాలకు భిన్నంగా సంక్షేపదకాలను అందించడమే ధ్యేయంగా ,చల్లముద్రం కెంద్రగా ప్రాథమిక అరొగ్యకేంద్రము (పి యచ్ సి ) సెంటర్ ఎర్పాటు కై క్రుషి. పంచాయితి సెంటర్ లొ రైతులు పండించిన పంటలను పంచాయితి పరిదిలొ పంటలకొనుగొలు కెంద్రము ఎర్పాటు కై , చల్లముద్రం పెద్ద చెరువుకు సీతరామ ప్రాజెక్టు ద్వార సాగునీరు సాదనకై వెములవాడ ముకుందాపురం (క్యాంపు) గ్రామలలో వైకుంట దామాలు (శ్మశానవాటికలు) నిర్మాణం, ఇంకా పంచాయతి లొని పెండింగ్ సమస్యలు సాదనకై రాజకీయ ఐక్యప్రంట్ అవిర్భావం ఉద్దేశం అని అన్నారు,, చల్లముద్రం పంచాయతీ ప్రజలు నూతనంగా ఏర్పడిన ఐక్యప్రంట్ అదరించాలనీ రాబొయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఐక్యఫ్రంట్ అభ్యర్థులను ఆదరించి అత్యదిక మెజార్టీ ఓట్లువేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు.

# ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యయ ప్రణాళికలు నిర్వహించాలి,

## వ్యయ నోడల్ అధికారి, డిసిఓ వెంకటేశ్వర్లు

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 29:** గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ నిబంధనలు ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం ఎన్నికల వ్యయ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలనిన్నారు,శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మాస్టర్ ట్రేనర్స్ రామయ్య, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,లతో కలిసి ఆయన ఖర్చుల ప్రణాళికపై శిక్షణ తరగతులు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహాయ వ్యయ అధికారులు, అకౌంటింగ్ టీం, వివిటి, విఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, ఎంసిఏంసి, తదితర ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం, ఆ పరిధిలోపే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు,



# మీడియా సెంటర్, ఏంసి ఏంసి, కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ ఏర్పాటు

### ప్రారంభించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,

### కంట్రోల్ రూమ్ నెంబర్ - 9100817108

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్,లను, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. మీడియా లో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు.

ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 9100817108 అందుబాటులో ఫోన్ చేసి




చెప్పవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు,డిపిఓ హరిప్రసాద్, డిపిఓ పి.రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు స్వరూప, పుల్లారావు ఏంసిఏంసి సభ్యులు ఏంఏ.ఫిరోజ్, కె.రాము, సిబ్బంది విక్రమ్ తదితరులు ఉన్నారు

# విత్తన ముసాయిదా చట్టం 2025 అభిప్రాయ సేకరణ పై సమావేశం..

**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.29.** వ్యవసాయ శాఖ అధ్వర్యంలో విత్తన ముసాయిదా చట్టం.2025 పై అవగాహన కల్పించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన విత్తన డీలర్లు ఫార్మర్ ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్ సభ్యులు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చ గోష్టి నిర్వహించారు.

ఇందులో భాగంగా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ సీడ్ యాక్ట్ 1966 మరియు సీడ్స్ కంట్రోల్ ఆర్డర్ 1983 ను భర్తీ చేయడానికి డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు 2025 ప్రతిపాదించబడిందని నాణ్యమైన విత్తనాలు నాటే పదార్థాల ఉత్పత్తి విక్రయం సరఫరాను నియంత్రించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని, రైతులకు నాణ్యమైన ప్రమాణాలు గల విత్తనాలు అందేలా చూడడం నకిలీ నాసిరకం విత్తనాల విక్రయాన్ని అరికట్టే చర్యలు తీసుకునేలా చేస్తుందని విత్తనాల దిగుమతులను సడలిస్తూ రైతుల హక్కులను రక్షించడానికి కూడా ఈ బిల్లు ఉద్దేశించబడిందని నిర్వాహణ పరంగా సులభ వ్యాపార వాతావరణం, నేరాలకు పాల్పడినట్లయితే కఠినమైన శిక్షలు అమలు చేయబడతాయని తెలిపారు. ఈ బిల్లుపై అభిప్రాయాలు సూచనలు స్వీకరించడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్సైట్లో ముసాయిదా ఉంచబడిందని అన్నారు.

డ్రాఫ్ట్ సి బిల్లు 2025 యొక్క ప్రధాన మార్పులు విత్తన రకాల నమోదు రైతుల సాంప్రదాయ రకాలు మరియు ఎగుమతి కోసం మాత్రమే ఉన్న రకాలను మినహాయించి అన్ని వాణిజ్య విత్తనాలకు నమాదు తప్పనిసరని 1966 చట్టంలో నోటిఫైడ్ చేసిన రకాలు ఆటోమేటిక్ గా నమోదు చేయబడతాయని వ్యాపార సంస్థల నమోదు విత్తన



ఉత్పత్తిదారులు మాత్రమే కాదు ప్రొడ్యూసర్స్, డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, నర్సరీస్ లు కూడా తప్పనిసరిగా నమోదు కావాలని విత్తనాలు సరఫరా ప్యాకెట్ మీద వాటి యొక్క పూర్తి వివరాలను పొందుపరచాలని క్యూఆర్ కోడ్ ఉండాలని నాణ్యత ప్రమాణాలు సర్టిఫికేషన్ ఉండాలని దిగుమతులకు అనుమతించిన నియంత్రణ వ్యవస్థకు లోబడి ఉంటుందని నేరాలకు పాల్పడిన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లకు 30 లక్షల వరకు పెనాల్టీ మరియు మూడు సంవత్సరాల శిక్షాకాలం వరకు జైలు శిక్ష ఉంటుందని రైతులు తమ పొలంలో పండించిన విత్తనాలు ఉంచుకోవడం, నాటుకోవడం అమ్ముకోవడం లాంటి హక్కులుంటాయని అన్నారు.(బ్రా%శీ%డ్ పేరుతో అమ్ముకోకూడదు). ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల కె వి కే సైంటిస్ట్ దిలీప్, మరిపెడ ఏ.డి.ఏ విజయ్ చంద్ర, మహబూబాబాద్ ఏ డి.ఏ శ్రీనివాస్ వివిధ గ్రామాల కు చెందిన విత్తన డీలర్లు, మండల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యయ ప్రణాళికలు నిర్వహించాలి,
వ్యయ నోడల్ అధికారి,డిసిఓ వెంకటేశ్వర్లు
గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ నిబంధనలు ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం ఎన్నికల వ్యయ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలనిన్నారు, శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మాస్టర్ ట్రేనర్స్ రామయ్య, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,లతో కలిసి ఆయన ఖర్చుల ప్రణాళికపై శిక్షణ తరగతులు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహాయ వ్యయ అధికారులు, అకౌంటింగ్ టీం, వివిటి, విఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, ఎంసిఏంసి, తదితర ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం, ఆ పరిధిలోపే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు,

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం..!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రధమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్ఫరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్ఫరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను. పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్టన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును. నత్రజని అమ్మోనియం ఫాస్ఫేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, డై అమ్మోనియం ఫాస్ఫేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, బ పొగాకులు సాగు చేయబడుతున్నాయి. పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**

ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపోగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కర్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. -3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్జీ-21, 2. కెపై-8 3. కెపై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి.

తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్ఛం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని "డీ సక్కరింగ్" అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ



టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో 2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు.

కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్జీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# వ్యవసాయ వ్యర్థాలతో ఎన్నో లాభాలు..!



వ్యవసాయ రంగంలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి, చెరకు, మరియు ఇతర వాణిజ్య పంటల నుండి పలు రకాలైన వ్యర్థాల ఉత్పత్తి జరుగుతుంది. ఈ వ్యర్థాలను వృధాగా వదిలివేయకుండా ప్రత్యామ్నయాలుగా వినియోగిస్తే, వీటి నుండి పలు ప్రయోజనాలు పొందవచ్చు.

**సేంద్రియ ఎరువుగా...** వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ ఎరువు గా వినియోగిచడం మనకు తెసిన పద్దతే.. ఎప్పటికి నుండో చేస్తున్నదే. ఒక హెక్టార్ భూమిలో గల వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ ఎరువు గా తయారు చేస్తే సుమారు 3టన్నుల వరకు సహజ పోషకాలు నేలకు అందిచవచ్చు. వరి గడ్డిని పశువులు కొట్టంలో పరిచి పశువులు వ్యర్థాలను సేకరించి వ్యవసాయ భూములలో వేస్తే 2-3 కిలోల సహజ నత్రజని లభిస్తుంది. పశువుల వ్యర్థాలను ఎరువుగా వినియోగిస్తే సేంద్రియ ఎరువుల వినియోగం పెరిగి రసాయన ఎరువుల వినియోగంను తగ్గించవచ్చు.

**పశువుల దాణాగా...** పంటల కోత తరువాత వ్యసాయ వ్యర్థలను సాధారణంగా పశువులకు మేతగా వేస్తారు. అయితే ఈ వ్యర్థాలను నేరుగా పశువుల దాణా గా వినియోగిస్తే తక్కువ పోషక విలువలు కలిగి ఉండడం వలన తక్కువగా జీర్ణమవుతాయి. అందుచేత ఈ వ్యర్థాలకు పోషక విలువలు జోపించుడానికి వీటికి యూరియా మరియు మోలాసిస్ వెయ్యాలి దీనితో పశువులు వీటిని సులువుగా జిర్ణం చేసుకోగలుగుతాయి. పప్పు జాతి పంటల వ్యర్థాలను పశువులు దాణాగా వేస్తే అధిక పోషకాలు పశువులకు చేరి పాలు, మాంసం ఉత్పత్తులు పెరుగుతాయి.

**శక్తివనరులుగా...** వ్యవసాయ వ్యర్థాల నుండి శక్తిని పొందడానికి ప్రస్తుత కాలంలో పర్యావరణ పరంగా ప్రాముఖ్యతను సంతరించుకుటుంది . ఈ వ్యర్థాలను శక్తి వనరులుగా ఉపయోగిచడం వలన తిరిగి పెట్రోలియమ్, బొగ్గు వంటి సహజ వనరులు భారం తగ్గిచబడుతుంది. అంతే కాకుండా వ్యవసాయ వ్యర్థాలను విలువ చేయడం సులభం. వీటి నుండి శక్తిని పొందడానికి తక్కువ ఖర్చు అవసరం అవుతుంది. వ్యర్థాల నుండి శక్తిని పొందడానికి మరియు ప్రకృతి పరంగా కూడా ప్రయోజనకారిగా ఉంటాయి.

**ఇంధన నూనెగా...** వ్యవసాయ వ్యర్థాలు ఉండే లీగ్నన్, సెల్లులోస్ ల నుండి మిధనల్, ఇధనాల్ వంటి జీవసంధ నూనెలను తయారు చేయవచ్చు. బయోమీదనేషన్ అను ప్రక్రియా ద్వారా వ్యవసాయ వ్యర్థాలను నశింపజేసీ , వాటి నుండి నాణ్యమైన బయోగ్యాస్ మరియు ఇంధన నూనె లభిస్తుంది. ఇధన నూనెతో పాటుగా ఈ వ్యర్థాల నుండి లభించే అవశేషాలను వ్యవసాయ భూములకు ఎరువుగా వాడవచ్చు.వ్యవసాయ వ్యర్థాలను పంట కాలం తరువాత అలాగే వదిలివెయ్యకుండా తిరిగి చాలా రకాలల్లో వినియోగించి వ్యవసాయ దిగుబడులను పెంచవచ్చు.పంట వ్యర్థాలను అదే నేలలో కలియ దున్నడం వలన తరువాత పంట కాలానికి సహజ సిద్ధంగా సేంద్రియ పదార్థం అదించబడుతుంది. వ్యర్థాలను నేలపై సహజంగా వాడడం వలన నేలలోని తేమను పరిరక్షిస్తుంది.వ్యర్థాలు కుళ్ళి నేలలో చేరి నేల స్వభావన్నీ మార్చి పోషకాలు, ఎంజైముల స్థాయిని స్థిరపరుస్తాయి. నేలలోని సహజ నత్రజని అనుకూల పరిస్థితులు ఏర్పరుస్తాయి.పంటను ఆశించే చీడపీడలు, గ్రుడ్లును కప్పి ఉంచితే తరువాత పంట కాలంలో వాటి ఉధృతి ని తగ్గిస్తాయి. వ్యవసాయ వ్యర్థాలను వృధా పోనివ్వకుండా సమర్థంగా వినియోగిస్తే వ్యవసాయ దిగుబడులను పెంచుకోవడమే కాకుండా, సామాజికంగా, పర్యావరణ పరంగా వాటి నుండి మంచి దిగుబడి పొందవచ్చు.

# దూడల పోషణలో మెళుకువలు..!



మేలైన యాజమాన్యంవల్ల దూడలు త్వరగా ఎదిగి, 2 1/2 సంవత్సరాలకు ఎదకు రావాలి. 3 1/2 సంవత్సరాల వయస్సులోనే మొదటి ఈత ఈని, పాలివ్వాలి. అప్పుడే రైతు ఒక పశువు జీవితకాలంలో ఎక్కువ పాలను పొంది అధిక లాభాలు ఆర్జించే అవకాశ%శీ% ఉంటుంది. నేటి దూడలే రేపటి పాడిపశువులు కనుక దూడల పోషణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రత్యుత్పత్తి వంటి విషయాల్లో తగు జాగ్ర త్తలు పాటిస్తే పాడిపరిశ్రమ ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చు.

పుట్టిన దూడల గురించి జాగ్రత్తలు: ఆవుదూడల కంటే 3 నెలల వయ స్సున్న గేదె దూడల్లో ఎక్కువ మర ణాలు సంభవిస్తాయి. కావున 3 నెలల వరకు ఆరోగ్య పరిరక్షణముఖ్యం. పుట్టిన వెంటనే దూడపై ఉన్న శ్లేష్మ (జిగట)ను పరిశుభ్రమైన 4-5 నెలలు గోనె సంచితో తుడవాలి. ముక్కు లోని జిగట పిండివేయాలి.పుట్టిన అరగంట నుంచి గంట లోగా దూడ నిలబడుతుంది.

దూడ బొడ్డును 11000 పొటా షియం పర్మాంగనేటు ద్రావణంతో బాగా కడిగి శుభ్రం చేయాలి. బొడ్డును రెండున్నర అంగుళాల దారంతో కట్టి, మిగతా భాగం కత్తిరించి, టింక్చర్ ఆయోడిన్ పూయాలి. అలా చేయడంవల్ల బొడ్డు రంధ్రం మూసుకుపోయి, బొడ్డు వాచి, చీముపట్టడం, శ్వాసకోశ జబ్బులు, కీళ్ళవాపులు మొదలైన రోగాల నుంచి దూడలను కాపాడవచ్చు.

దూడ కట్టే ప్రదేశం పొడిగా, మురికి లేకుండా బాగా గాలివెలుతురు ప్రసరించేలా ఉండాలి. మండు వేసవిలో దూడలపై గోనెసంచులు కప్పి నీటితో తడపాలి. గేద దూడలు పుట్టినప్పుడు 30-40 కిలోల బరువుంటాయి. పుట్టిన గంటలోపే దూడ బరువులో పదో వంతు అనగా సుమారు రోజుకు మూడు లీటర్ల జున్ను పాలు తాగించాలి.

జున్ను పాలలో వ్యాధినిరోధక శక్తి నిచ్చే విటమిన్ 'ఎ' మాంసకృ తులు ఉండటంవల్ల దూడకు 24 గంటల్లో తాగినన్ని జున్ను పాలివ్వాలి. మూడు రోజులు జున్ను పాలు తాగించి, ఆ తర్వాత తల్లి నుంచి వేరుచేసి మామూలు పాలు తీసి పాత్రల్లో పోసి తాగించవచ్చు.

జున్ను పాలు లభించని ఎడల పావులీటరు వేడినీళ్లలో ఒక గుడ్డు కలిపి, అర స్పూన్ ఆముదం నూనె, 10,000 యూనిట్ల విట మిన్ ఏ, అరలీటరు వేడిపాలు, 50-60 మి.గ్రా. అరోమైసిన్రోజుకు మూడుసార్లు తాగించాలి.మోతాదుని మించి పాలు తాగిస్తే అజీర్తివల్ల దూడ పారుకుంటుంది.పాలలో కాల్షియం తప్ప దూడ పెరుగుదలకు దోహదపడే ఇనుము, మైలతుత్తం (కాపర్), జింక్, మాంగనీసు లాంటి ఖనిజ లవణాలుండవు. కనుక ఖనిజలవ ణాలు గల ఇటుకలను దూడలు న్నచోట వేలాడకట్టాలి.నెలలోపు దూడలను బయటకు వదిలినపుడు నోటికి బుట్టలు కట్ట డంవల్ల మట్టి తినటం అరికట్టవచ్చు.

పోషణ: సాధారణంగా పోషణ సరిగా ఉంటే గేదె దూడలు రోజుకు 400-500 గ్రా. చొప్పున పెరిగి, ప్రత్యుత్పత్తి వ్యవస్థ త్వరగా వృద్ధిచెంది, 25-35 నెలల వయస్సులో 450-500 కిలోల బరువు పెరిగి ఎద కడతాయి. పోషక పదార్థాల లోపాలున్నప్పుడు, గిడసబారి కుర మేతలు చగా ఉండటం, పొట్టకింద నీరు చేరటం, వెంట్రుకలు అస్తవ్యస్తంగా మారటం, వెంట్రుకలు రాలటం, మేత బారిన ప తొట్లు, నీటి తొట్లు, నేలను నాకటం, ఒకదాన్నొకటి నాకటం లాంటి లక్షణాలకు లోనై వ్యాధులకు లోనవు తాయి.

ఆరోగ్య పరిరక్షణ: దూడలు వ్యాధి మేత బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పొడిగా, శు భ్రంగా, గాలి, వెలు వల తురు బాగా ఉండాలి.

మేత తొట్లు, నీటితొట్లు, సున్నంతో బాగా వారాని కోసారి కడిగి శుభ్రమైన నీరు ఇవ్వాలి. పేడ ఎప్పటికప్పుడు తీసివేయడం వల్ల ఈగలు, ఇతర క్రిములు దూ పాలు వృద్ధి చెందవు. వ్యాధిని వ్యాపింపచేసే ఈగలు, పిడుదులు, చీమలు, నల్లులు క్రిమిసంహారక మందులు వాడి నివారించాలి. దూడ పుట్టిన 5-6 రోజుల్లో అపరిశుభ్రత పరిసరాల వల్ల, పాలు పరిశుభ్రంగా లేనిచో దూడలలో తెల్లపారుడు వ్యాధి వల్ల మరణిస్తాయి. వెంటనే గుర్తించి మాత్రలు/ బిళ్లలు వెయ్యాలి.దూడ పుట్టిన తరువాత ప్రతినెలకొకసారి నట్టల మందులు వాడి ఏలికపాములు, బద్దెపురుగుల, పొట్ట జలగల బారి నుండి దూడలను రక్షించాలి.

పాడికి ఆధారం పచ్చి మేత. పచ్చి మేత మేపిన పశువులు ఆరోగ్యం గా ఉంటాయి. పశు గ్రాసాలను పుష్కలంగా మేపడం వల్ల 25% పాల దిగుబడి పెరుగుతుంది.పశుగ్రాసాలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు అధికంగా లభ్యమవుతాయి. కాబట్టి పశు గ్రాసాల వాడకం వల్ల ఖరిధైన సమీకృత దాణాపై ఖర్చు తగ్గి పాడి పరిశ్రమ లాభదాయక మవుతుంది. పశుగ్రాసాల సాగును ఆహార ధాన్యాలకు, వాణిజ్య పంటలకు అంతరాయం కలుగకుండా చేపట్టవచ్చు.

పశుగ్రాసాల సాగుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించలేనివారు, కూరగాయలు సాగు చేయువారు, తోటలున్నవారు, బీడుభూములున్న వారుకూడా సాగు చేయడానికి అనువైన పశు గ్రాసాలు అందుబాటులో ఉన్నాయి. పశుగ్రాసాలను వాణిజ్యపరంగా పెద్ద ఎత్తున సాగు చేసి , అమ్మి ఆదాయం పొందే అవకాశాలున్నాయి. పశుగ్రాసాల వాడకం వల్ల పశువుల్లో పునరుత్పత్తి ప్రక్రియ ఉంటుంది. ప్రత్యేకంగా పశుగ్రాసాలకు భూమి కేటాయించలేని వారు ఇతర పంటల సాళ్ళ మధ్య మిశ్రమ పంటగాను, పండ్ల తోటల సాళ్ళ మధ్య పశు గ్రాసం పండించడం అలవాటు చేసుకోవాలి. వాతావరణం, నీటి వనరులను బట్టి వ్యవసాయంతో పాటు పచ్చిమేతలు సాగు చేసుకోవడం మంచిది. ఈ విధంగా చేయడం వల్ల పశుగ్రాసాల కొరత తగ్గించవచ్చు.పశు గ్రాస రకాలు : పశుగ్రాసాలు పంట కాలం బట్టి ఏకవార్షికలు, బాహు వార్షికలు విభజించవచ్చు. ఒక సంవత్సరం కాలంలో పంట పూర్తి అయి ఒకటి అంతకు మించిన కోతలలో పశుగ్రాస దిగుబడినిచ్చే రకాలను ఏకవార్షికలు అంటారు. బాహు వార్షికలు అనగా ఒకసారి నాటితే 4-5 సంవత్సరాల పాటు పలు కోతలలో దిగుబడి ఇచ్చే రకాలు.

పశుగ్రాసాల ఎంపిక : ఒకటి లేదా రెండు పాడి పశువులు గల సన్న మరియు చిన్నకారు రైతులు తమ పొలం మరియు ఇంటి చుట్టూ సుబాబుల్ లేదా అవిస లాంటి పశుగ్రాసపు చెట్టు వేస్తే సంవత్సరం పొడవునా రోజుకు 10-12 కిలోల పచ్చి మేత లభిస్తుంది. అర ఎకరం భూమిలో నీటి ఆధారంగా పండించే పశుగ్రాసాలతో రెండు పాడి పశువులను లాభసాటిగా పోషించవచ్చు.పశుగ్రాస ఎంపికలో నీటి వసతి ముఖ్య పాత్ర వహిస్తుంది. నీటి పారుదల సక్రమంగా ఉండి భూమిని కేవలం పశుగ్రాసాల సాగుకి కేటాయించినచో బహువార్షికలు వేసుకోవాలి. పశువులకు పచ్చి మేత వేసేటప్పుడు గడ్డి జాతి పశుగ్రాసం సాగు చేసే వారు. పచ్చి మేతకు సద్వినియోగం: పాడి పశువులకు రోజుకు 30-40 కిలోల పచ్చి మేత అవసరం ఉంటుంది. పచ్చి మేత పుష్కలంగా అందిస్తే 5 లీటర్ల పాల దిగుబడి ఎలాంటి దాణా అవసరం లేకుండా పొందవచ్చు. పశు గ్రాసాన్ని ముక్కలుగా కత్తిరించి మేపాలి. దీని వల్ల పశువులకు 10-15 % ఎక్కువ గ్రాసాన్ని సంగ్రహిస్తాయి.దీని వల్ల 70% మేరకు మాత్రమే తిని కండలను తొక్కి మల, మూత్రాలతో పాడు చేస్తాయి. చిన్న చిన్న ముక్కలుగా కాండాలను కత్తిరించి మేపితే 90% మేత సద్వినియోగం అవుతుంది. అనేక రకాల పశు గ్రాసాలను కలిపి వృధా కాకుండా ఒకేసారి వినియోగపడే నట్లు చేయవచ్చు. ముక్కలుగా కత్తిరించిన గ్రాసాన్ని బస్తాలో నింపి సులభంగా తక్కువ స్థలంలో నిల్వ చేయవచ్చు. రవాణా చేయడం కూడా సులభంగా ఉంటుంది. ముక్కలు చేసిన పశుగ్రాసాలలో విటమిన్లు, ఖనిజ లవణాలు, మోలాసిస్ వంటివి తేలికగా కలపవచ్చు. రుచి కూడా పెరుగుతుంది. కాబట్టి ఎక్కువ పశువులున్నా రైతులు చాప్ కట్టర్ యంత్రంతో పచ్చి మేతను కత్తిరించాలి.

దిన పత్రిక తొలి సమయం
ఆదివారం 30 నవంబర్ 2025

# అమలా పాల్ ఏం చేసినా లాభం ఉండట్లేదు..!



ఒకప్పుడు కోలీవుడ్ లో సూపర్ ఫాంలో ఉన్న అమలా పాల్ డైరెక్టర్ విజయ్ తో పెళ్లి డైవర్స్ మ్యాటర్ తో అమ్మడి ఫాం పూర్తిగా కోల్పోయింది. ఇప్పుడంటే పెళ్లైన హీరోయిన్స్ కి డిమాండ్ తగ్గలేదు కానీ ఆమె డైవర్స్ తీసుకున్న టైం లో అది కూడా వివాదాలతో కూడిన డైవర్స్ చేసుకోవడం వల్ల అది ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసింది. పెళ్లికి ముందు స్టార్ ఛాన్స్ లు అందుకున్న అమలా పాల్ ఆఫ్టర్ డైవర్స్ అరకొర అవకాశాలే అందుకుంది. అయితే వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని వాడుకోవాలని చూసిన అమలా పాల్ తన మార్క్ చూపించడంలో వెనకబడింది. %ూశ్రీంశీ =ఝుం% - నవలల ఆధారంగా రూపొందిన టాప్ 10 సినిమాలు అమలా పాల్ సెకండ్ ఇన్నింగ్స్ అంత సంతృప్తిగా లేదని చెప్పొచ్చు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆశించిన ఫలితాలను అందుకోలేదు. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లతో కూడా అమలా పాల్ ఆకట్టుకునే ప్రయత్నం చేసినా అది కూడా వర్క్ అవుట్ అవలేదు.
అంతకుముందు కుడి ఎడమైతే సీరీస్ తో పర్వాలేదు అనిపించుకున్న అమలా పాల్ రీసెంట్ గా కడవర్ సినిమాతో కూడా సక్సెస్ అందుకుంది. ప్రస్తుతం తమిళ, హిందీ, మలయాళ భాషల్లో తనకు వచ్చిన అవకాశాలను చేస్తుంది అమ్మడు. %ూశ్రీంశీ =ఝుం% - ట్రెండీ టీజర్: 12%ష్ట్ర ఖీఝఅశ్రీ% అయితే ఆత్మహత్యేనా? ఇక మరోపక్క తన ఫోటో షూట్స్ తో కూడా ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేసే పనిలో ఉంది అమలా పాల్. ఆమె చేస్తున్న ఈ ఫోటో షూట్స్ వల్ల అమ్మడికి మంచి మైలేజ్ వస్తాయని అనుకున్నా అవి కూడా పెద్దగా అవకాశాలు తీసుకు రాలేకపోతున్నాయి. తెలుగులో అమలా పాల్ ని ఫాలో అయ్యే ఫ్యాన్స్ ఉన్నారు. టాలీవుడ్ లో చరణ్ తో ఒక సినిమా నాగ చైతన్యతో మరో సినిమా చేసిన అమలా పాల్ ఆ రెండు సినిమాలతోనే మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. తెలుగులో కొనసాగించే ఆలోచన లేని అమలా పాల్ తమిళ సినిమాలనే చేస్తూ వచ్చింది. పర్సనల్ లైఫ్ లో జరిగే విషయాల పట్ల కథానాయికల కెరీర్ ఎఫెక్ట్ అవుతుంది అని అమలా పాల్ లైఫ్ చూస్తే అర్ధమవుతుంది. ఇప్పటికీ ఆడియన్స్ లో తన ఐడెంటిటీని కాపాడుకునేందుకు అమలా పాల్ చాలా ప్రయత్నాలు చేస్తుంది కానీ అవేవి పెద్దగా లాభం చేయట్లేదు. అమలా పాల్ చేస్తున్న ఫోటో షూట్స్ అయితే ఆమె ఫాలోవర్స్ ని మాత్రం ఎంజాయ్ చేసేలా చేస్తున్నాయి. ఈ ఇయర్ మలయాళం లో రెండు సినిమాలు చేస్తున్న అమలా పాల్ సౌత్ లో మరిన్ని ఆఫర్స్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంది.

# కొత్త హీరో మూడోసారి 100 కోట్లు



కొత్త హీరో మూడోసారి 100 కోట్లు అందుకుంటాడా? ఈ సినిమాపై తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో 'మైత్రీ మూవీ మేకర్స్' లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటంతో బజ్ రెట్టింపు అయ్యింది. సౌత్ ఇండియన్ సినిమాలో ప్రస్తుతం సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. రొటీన్ కమర్షియల్ ఫార్మాట్‌లను పక్కనపెట్టి, యూత్‌కు కనెక్ట్ అయ్యే కంటెంట్‌తో వస్తున్న యంగ్ టాలెంట్స్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నారు. ఈ కొత్త వేవ్‌కు అతిపెద్ద ఉదాహరణ ప్రదీప్ రంగనాథన్. దర్శకుడిగా కెరీర్ మొదలుపెట్టి, అనుకోకుండా హీరోగా మారి, ఇప్పుడు కోలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా ఎదిగాడు. కేవలం రెండు సినిమాలతోనే వందల కోట్ల వసూళ్లు సాధించి, ఇప్పుడు మూడో సినిమాతో అరుదైన రికార్డుకు గురిపెట్టాడు. నార్త్ లో రూ.500 కోట్లు.. ఏఏ సినిమాలు వసూలు చేశాయంటే? ఈమధ్య కాలంలో ఏళ్లతరబడి కొనసాగుతున్న కొందరి హీరోలకు సైతం సాధ్యం కాని ఫీట్ కావడంతో ఇండస్ట్రీ మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. ప్రదీప్ పేరు దేశవ్యాప్తంగా పాపులర్ అవ్వడానికి కారణం 'లవ్ టుడే'. మొబైల్ ఫోన్ మార్చుకోవడం అనే సింపుల్, రిలేటబుల్ కాన్సెప్ట్‌తో నేటితరం యువతను ఆకట్టుకొని బ్లాక్‌బస్టర్ విజయం సాధించాడు. ఆ సినిమా ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి, ప్రదీప్‌ను ఓవర్‌నైట్ స్టార్‌ను చేసింది. అయితే, అతను లక్కుతో హిట్టు అందుకోలేదని 'డ్రాగన్'తో నిరూపించుకున్నాడు. ఆ సినిమాతో తన స్టార్‌డమ్‌ను పటిష్టం చేసుకోవడమే కాకుండా, వరుసగా రెండోసారి 100 కోట్ల క్లబ్‌లో చేరి, తన బాక్సాఫీస్ స్టామినాను చాటి చెప్పాడు.
దీంతో ప్రదీప్ మార్కెట్ రేంజ్ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు అతని కెరీర్‌లో అత్యంత కీలకమైన 'డ్యూడ్' చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. డబ్బున్న హీరోయిన్స్.. భర్తల కంటే వీళ్లకే ఎక్కువ ఆస్తి! ఈ సినిమాపై తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో 'మైత్రీ మూవీ మేకర్స్' లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటంతో బజ్ రెట్టింపు అయ్యింది. పండగ సీజన్‌లో విడుదలవుతున్న చిత్రాలన్నింటిలో 'డ్యూడ్'కే రికార్డు స్థాయిలో ఓపెనింగ్స్ వస్తాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే కచ్చితంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టాలి.

# వావ్ మేకప్ లేకుండా కూడా భలే క్యూట్‌గా ఉందే




ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వరుసగా హాట్ ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం సినిమాలు ఏమీ లేకున్నా కూడా సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం మనం రెగ్యులర్ గా చూస్తూనే ఉన్నాం. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. ఆ ఫోటోలు చూసి చాలా మంది షాక్ అవుతున్నారు. ఆ ఫోటోల్లో నభా నటేష్ మేకప్ లేకుండా ఉంది. మేకప్ లేకుండా చాలా మంది హీరోయిన్స్ ను కనీసం చూడలేం. వారు కూడా మినిమం మేకప్ లేకుండా బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపించరు. 'సలార్ 2' కంటే ముందే3' పని మొదలు నభా నటేష్ మాత్రం మేకప్ లేకుండా కూడా ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి భలే ఉందే అనే టాక్ ను సొంతం చేసుకుంది. హీరోయిన్ గా ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు చాలానే చూశాం.
కానీ ఇలా మేకప్ లేకుండా మాత్రం ఎప్పుడు చూడలేదు అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తో మెప్పించిన ముద్దుగుమ్మ నభా నటేష్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ లను దక్కించుకోవడంలో విఫలం అయ్యాయి. హీరోయిన్ గా ఇదే రేంజ్ లో అందాల ఫోటో షూట్ తో ఆకట్టుకుంటూ ఉంటే తప్పకుండా మళ్లీ సినిమాలతో ఈమె బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఒంపుసొంపులతో కవ్విస్తున్న వింక్ బ్యూటీ



వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ సినిమాలతో మెప్పించలేక పోతుంది. వచ్చిన ప్రతి ఆఫర్ కూడా నిరాశ పరుచుతూనే ఉంది. అయినా కూడా ఈ అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలు షేర్ చేయడంతో వార్తల్లో నిలిచి అందాల ఆరబోత విషయంలో చర్చనీయాంశంగా మారింది. ముద్దు గన్ను పేల్చి.. కన్ను గీటిన ఈ అమ్మడు అప్పటి నుండి ఇప్పటి వరకు సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి స్కిన్ షో కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అన్నట్లుగా ఆకట్టుకునే ఫిజిక్ తో మెప్పిస్తూ ఉంది. ప్రియా ప్రకాష్ వారియర్ అందాల ఆరబోతకు మరోసారి నెటిజన్స్ వావ్ అంటున్నారు.నవలల ఆధారంగా రూపొందిన టాప్ 10 సినిమాలు చిరు నవ్వుతో సైడ్ కి చూస్తూ క్లీ వేజ్ షో తో స్కిన్ టోన్ డ్రెస్ లో ప్రియా ప్రకాష్ వారియర్ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా ఉన్నా కూడా పాపం ముద్దుగుమ్మ కి లక్ కలిసి రావడం లేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ వయసు తక్కువే. కనుక ముందు ముందు అయినా ఈ అమ్మడు ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా హీరోయిన్ గా సత్తా చాటే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఒంపు సొంపులతో ఆకట్టుకునే ఈ అమ్మడికి ఈ ఫోటోలతో అయినా ఒకటి రెండు సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి.

# రెచ్చగొట్టే విధంగా అందాల 'ఖుషి'



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో పలు సినిమాల్లో సిరీస్ ల్లో నటించిన జాన్వీ సక్సెస్ దక్కించుకోకున్నా కూడా తన హాట్ ఫోటోలతో పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ వల్లే ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటించే అవకాశం ను దక్కించుకున్న విషయం తెల్సిందే. అక్క దారిలోనే ఖుషి కపూర్ కూడా అందాల ఆరబోత చేయడం మొదలు పెట్టింది. ఇండస్ట్రీలో చాలా కాలంగా ఉంటున్న ఖుషి కపూర్ ఈ మధ్య కాలంలో హీరోయిన్ గా మెల్ల మెల్లగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తోంది. అందుకు గాను ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది'సలార్ 2' కంటే ముందే '%ఖ+ఖీ% 3' పని మొదలు తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లోజప్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడి అందాల ఆరబోతకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత తో అక్క జాన్వీ కపూర్ కి తక్కువేం కాదు అన్నట్లుగా చెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది అనిపిస్తుంది. అతిలోక సుందరి నట వారసురాలిగా ఖుషి కపూర్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్ తో పాటు సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో వరుస ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు లేకపోలేదు అన్నట్లుగా మీడియా సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101